

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## సిఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**మేడ్చల్,నవంబర్8.ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్ పుట్టినరోజు వేడుకలను మేడ్చల్ వివేకానంద విగ్రహం వద్ద మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ యాదవ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు సింగరేణి పోచయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, దుర్గం వెంకటేష్, నడికొప్పు రంజిత్ ముదిరాజ్, రంజిత్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, అమృత, వినోద, మల్లేశ్వరి, రేణుక, సునీత పాల్గొన్నారు.




## పట్నం రాజేందర్ రెడ్డి జన్మదిన కార్యక్రమాలు

**షాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** సోదరుడు దివంగతనేతపట్నం రాజేందర్ రెడ్డి ఆశయసాధనకు కృషి చేస్తామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్రెడ్డి అన్నారు. శనివారం షాబాద్లో దివంగత నేత పట్నం రాజేందర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజేందర్రెడ్డి విగ్రహానికిపూలమాలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదల పెన్నిది, బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి పట్నం రాజేందర్ రెడ్డి ఆశయసాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శేఖర్రెడ్డి, మాజీ జడ్పీటీసీ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు, మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, వెంకట్ యాదవ్, నాయకులు మతీన్, రాజేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీరాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చాంద్ పాష, ఇమ్రాన్, ముక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## అనాధ ఆశ్రమంలో పిల్లలకు పండ్లు, దుస్తుల పంపిణీ



శామీర్‌పేట, నవంబరు8,ప్రభాతవార్త: జగ్గంగూడలోని అనాధ ఆశ్రమంలో అనాధ పిల్లలకు, పెద్దలకు పండ్లు, దుస్తులను మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వారికి పంపిణీ చేశారు. శనివారం ఉదయం మూడుచింతలపల్లి మండల (మున్సిపల్) పరిధిలోని జగ్గంగూడలోని అనాధ ఆశ్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని అనాధ పిల్లలకు, పెద్దలకు మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, పలువురు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పండ్లు, దుస్తులను పంపిణీ చేశారు. అదే విధంగా మూడుచింతలపల్లి మండల,మున్సిపల్ కేంద్రంలో సిఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్‌ను కట్ చేసి,బాణసంచాలు పేల్చి జన్మదిన వేడుకలను ఘనంగా కాంగ్రెస్ నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగ మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ్‌లు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, ప్రాంతాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను పేదలకు అందించాలని కోరుకున్నారు.పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. బడుగు,బలహీనవర్గాల వారి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సిఎం రేవంత్‌రెడ్డి హయాంలోనే అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు రెండు కొనసాగుతున్నాయన్నారు. పేదలను, అనాధ పిల్లలను సామాజికంగ అందరు ఆదుకోవాల్సిన అవసరం ఉందని, సిఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని వారికి పండ్లు, దుస్తులను పంపిణీ చేసినట్లు అధ్యక్షులు వెంకటేశ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జగ్గంగూడ మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచు పి.బాలనర్సింహ్మా, మండల కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాధం, జి.భస్వారెడ్డి, వంగ లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తదితరులు.

## కార్తీకమాసం సంకష్టహర చతుర్థి పూజలు



**షాద్‌నగర్, నవంబర్ 8, ప్రభాతవార్త** : కార్తీక మాసం సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన, అభిషేకం నిర్వహించారు. ఈరోజు ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం ఈ కార్యక్రమంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ, గజవాడ నరసింహులు, టిఆర్ఎస్ నాయకులు నందకిషోర్, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఓగు కిషోర్, శ్రీనివాస్ గౌడ్, అమరలింగేశ్వర ప్రవీణ్, బిక్కు మల్ల శ్రీనివాస్ దంపతులు, చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, సుదీప్ జాదవ్ దంపతులు, ఆగిర్ కృష్ణయ్య దంపతులు, పోకల శేఖర్ దంపతులు, వెంకట్ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్, శ్రీధర్, భరత్, మహావీర్, మనోహర్, రాజు,ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, వెంకటేష్ గుప్తా, తాడిశెట్టి ప్రకాష్, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, ఆలయ పూజారి, తదితరులు పాల్గొన్నారు.

## సిఏ ఉత్తీర్ణు రాలైన అబ్దిజాకు సన్మానం

**షాద్‌నగర్, నవంబర్ 8, ప్రభాతవార్త** : షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సోమ రాఘవేందర్, స్వప్న దంపతుల ప్రథమ కుమార్తె "అబ్దిజాకు చార్టర్డ్ అకౌంటెంట్" ఫలితాలలో సిఏ ఉత్తీర్ణురాలు కావడంతో పలువురు ఆమెను సత్కరించారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన అబ్జిజాకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఇందులో మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి మిత్ర బృందం డిస్కో శ్రీనివాస్, వెంకటేష్, చింతలపల్లి నరసింహారెడ్డి, సోమ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో మరింత అద్భుతమైన రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షి స్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నేటి సమాజంలో యువతీ యువకులు చదువుల్లో రాణించడం గొప్ప విషయం అని ఇది అందరికీ ఆదర్శం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు సోమ రాఘవేందర్ స్వప్న దంపతులను కూడా అభినందించారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనే అందరి ఫోకస్

**ముగియనున్న ఎన్నికల ప్రచారం**
**రాజకీయ పార్టీల్లో ఉత్కంఠత..టెన్షన్..టెన్షన్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 8, ప్రభాతవార్త** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపైనే అందరి దృష్టి పడింది. ఈ నెల 11న ఉప ఎన్నిక ఉన్నందున ఇక ఆదివారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులంతా ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లో ప్రచారం ముగించుకుని స్వంత నియోజకవర్గాలకు చేరుకోనున్నారు. గత పదిహేను రోజుల నుంచి మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు అందరు పోటాపోటీన ప్రచారంలో పాల్గొన్నారు. బిజీబిజీగా ఉన్న రాజకీయ నాయకులు అందరు కూడ ఎన్నికల ప్రచారం ముగింపుదశకు చేరుకోవటంతో అందరు ఊపిరి పీల్చుకోనున్నారు. జిల్లాకు చెందిన వివిధ పార్టీల నాయకులు కూడ ప్రచారం ముగించుకుని స్వగ్రామాలకు, స్వపట్టాణాలకు చేరుకోనున్నారు. ఇక రాజకీయ పార్టీల నాయకుల, రాజకీయ వర్గాల దృష్టి అంతా జూబ్లీహిల్స్ ఎన్నికలపైనే పడిందని చెప్పవచ్చు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఛాలెంజ్‌గా తీసుకుని నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వివిధ డివిజన్లలలో వారికి పార్టీ అధిష్టానం కేటాయించిన విధంగా ప్రచారంలో పాల్గొని తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారం కొనసాగించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో పాల్గొని పనిచేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలు మాత్రం ఛాలెంజ్‌గా తీసుకుని ప్రచారంలో పాల్గొనగా ఇక బిజెపి పార్టీ నాయకులు తమకు కేటాయించిన డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. నగర శివారు ఉమ్మడి రంగారెడ్డిజిల్లా వ్యాప్తంగా అందరి దృష్టికి జూబ్లీహిల్స్ ఎన్నికలపైనే దృష్టి పడిందని స్పష్టం అవుతుంది. ఏ రాజకీయ నాయకున్ని అడిగినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్నానని చెప్పటం సాదరణంగ మారింది. ఇక ఎన్నికల ప్రచారంఆదివారం సాయంత్రంతో ముగుస్తుండటంతో ఎన్నికల కమిషన్ సూచనలు, నిబంధనల మేరకు స్థానికేతరులు అందరు జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని వీడి వెళ్లాల్సి ఉన్నందున తిరిగి స్వంత ప్రాంతాలకు రాజకీయ నాయకులు అందరు వెనుతిరిగి వెళ్లనున్నారు. తమ పార్టీ అభ్యర్థులు గెలుపు ఖాయమన్న ధీమాలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఉన్నారు. ఏది ఏమైనా జూబ్లీ ఉప ఎన్నికలతో రాజకీయ వేడి కొనసాగిందని చెప్పవచ్చు. రాజకీయ పార్టీల నాయకులను, కార్యకర్తలను ఈ ఉప ఎన్నిక వేడి పుట్టించిందని చెప్పవచ్చు. ఇక ఉప ఎన్నిక పోలింగ్, ఎన్నికల ఫలితం రోజు వరకు కూడ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠత..టెన్షన్ టెన్షన్ కొనసాగనుంది.

## పగిలిపోతున్న మాన్ హోల్ మూతలు - నాణ్యత లేని పనులపై ప్రజల ఆగ్రహం

### మేడ్చల్ హౌసింగ్ బోర్డ్ రోడ్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులపై విమర్శలు

**మేడ్చల్, నవంబర్ 8. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నుండి రైల్వే స్టేషన్ రోడ్డులో ఇటీవల వేసిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు వివాదాలకు తావిస్తున్నాయి. భారీ వ్యయంతో నిర్మించిన ఈ డ్రైనేజీ లైన్‌లో భాగంగా రోడ్డుపై ఏర్పాటు చేసిన మాన్‌హోల్ మూతలు ఇప్పుడే పగిలిపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.
వివేకానంద విగ్రహం నుండి ఎర్ర చెరువు వరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి అనంతరం బీటీ రోడ్డును వేసారు. అయితే హౌసింగ్ బోర్డ్ వరకు వచ్చిన తర్వాత లైబ్రరీ వరకు మాత్రం పనులు కొంత కాలం ఆగిపోయాయి. నెలల తరబడి ఆలస్యమైన తర్వాత మళ్లీ పనులు ప్రారంభించి డ్రైనేజీ లైన్ వేసినా, రోడ్డుపై మాత్రం కేవలం కంకర వేయడంతోనే పనులు నిలిచిపోయాయి.
ఇటీవల ఏర్పాటు చేసిన మాన్‌హోల్స్‌పై కప్పులు అమర్చిన కొద్ది రోజుల్లోనే అవి పగిలిపోవడం, ఇంకా రోడ్డు సరిగా వేయకముందే నాశనం కావడం ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇప్పుడే ఈ స్థితి ఉంటే, రేపు బీటీ రోడ్డుపై భారీ వాహనాలు నడిస్తే ఏమవుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



నాణ్యత లేని పనులు, కాంట్రాక్టర్ నిరక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ పరిస్థితికి దారి తీసాయని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజల డబ్బుతో చేస్తున్న పనుల్లో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే భవిష్యత్తులో ప్రమాదాలు తప్పవని, వాహనాలు పడిపోయే పరిస్థితి వస్తే బాధ్యత ఎవరిదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
మేడ్చల్ హౌసింగ్ బోర్డ్ రోడ్ ప్రాధాన్యత గల మార్గం కావడంతో ప్రతిరోజూ వందలాది వాహనాలు ఇక్కడ నడుస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో డ్రైనేజీ మూతలు ఇంత త్వరగా పగిలిపోవడం రోడ్డు నిర్మాణ నాణ్యతపైపెద్ద ప్రశ్నార్థకాన్ని మిగిల్చింది. ప్రజల సురక్షిత ప్రయాణానికి, ప్రజా ధనానికి నష్టం కలగకుండా తక్షణమే సంబంధిత అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మున్సిపాలిటీలో ప్లాస్టిక్ తనిఖీలు



మేడ్చల్, నవంబర్ 8. ప్రభాతవార్త : మేడ్చల్ మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ మున్సిపల్ సిబ్బందితో కలిసి శనివారం ప్లాస్టిక్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నిషేధితప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లు ఉపయోగిస్తున్న వ్యాపారులను గుర్తించి రూ. 8 వేలు జరిమానా విధించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ పర్యావరణపరిరక్షణ కొరకుప్లాస్టిక్‌వాడకంపై నిషేధం విధించినప్పటికీ కొంతమంది వ్యాపారులు నిషేధితప్లాస్టిక్ వస్తువులు, కవర్లు ఉపయోగిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యాపారులు, ప్రజలు పర్యావరణ హితమైన జ్యూట్ బ్యాగులు, కాగితపు బ్యాగులు ఉపయోగించాలని కోరారు.

## ప్రమాదకరంగా శిథిల భవనం...!

దౌల్తాబాద్,నవంబర్ 08 ప్రభాతవార్త; కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో గ్రామపంచాయితీ సమీపంలో ఉన్నటువంటి మినరల్ వాటర్‌ప్లాంట్ చెడిపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా మూతపడింది. మినరల్ వాటర్‌ప్లాంట్ ఉన్న భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో ఆభవనం కూలీ ఎప్పుడు ఎవరిపై పడుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శిథిలవస్థకు చేరినటువంటి ఈ భవనం గ్రామ పంచాయితీ,హనుమాన్ టెంపుల్ సమీపంలో ఉండటం వలన చిన్న పిల్లలు అక్కడే ఆడుకోవడం గాని,గ్రామస్తులు ఉదయం సాయంత్రం వేళ అక్కడే సేద తీర్చుకోవడం గానీ చేస్తుంటారు. పూర్తిగా శిథిలావస్థకు చేరినటువంటి ఈ భవనాన్ని కూల్చాలని గ్రామసభల్లో గ్రామస్థులు ఎన్నిసార్లు తీర్మానం చేసినా అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగితేనే ఈ శిథిల భవనాన్ని కూల్చుతారా..?అంటూ గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారినటువంటి ఈ శిథిల భవనాన్ని కూల్చవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు



## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని విబీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కలసిన బిజెపి నేతలు



మేడ్చల్, నవంబర్ 8. ప్రభాతవార్త : మేడ్చల్ మున్సిపల్ పరిధిలో జాతీయ రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విబీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్‌ను కోరుతూ బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. సంవత్సరాల నుండి కొనసాగుతున్న పనులు పూర్తి కాకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పనుల జాప్యం వల్ల పట్టణంలోని రోడ్డు ఇరుకుగా, గుంతలుగా మారి ప్రయాణికుల ప్రాణాలు పోతున్నాయని అధికారులకు వివరించారు. పనులను వేగవంతంగా కొగసాగేలా చూడాలని, అదే విదంగా బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న ప్రాంతంలో విశాలంగా రోడ్డు ఉండే విదంగా ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం విబీ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయడం జరుగుతుందని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రములో మేడ్చల్ బీజేపీ కంటెస్టెడ్ ఏమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్, జిల్లా నాయకులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, నాయకులు సి ఎచ్ శ్రీనివాస్ గౌడ్, వంశీధర్ రెడ్డి, రాఘవ రెడ్డి, గొప్పు నాగరాజు,అవినాష్,మహేష్ గౌలికర్, కే .మహేష్, శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌అన్న కుమార్తె వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

షాద్‌నగర్, నవంబర్ 8, ప్రభాతవార్త : హైదరాబాద్ హైటెక్ సీటీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి, కొండ నగేష్ తదితరులు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులను పలకరించారు. క్షేమ సమాచారం ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తిరుపతి రెడ్డి కుమార్తె వివాహానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చెంది తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సుదర్శన్ గౌడ్, జంగా నర్సింహులు, జాంగారి రవి, సింగ పాగ అనిల్ కుమార్, సాజిద్, జెట్ట మహేందర్, శ్రీను పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడండి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, నవంబర్ 8, ప్రభాతవార్త : స్వార్థం వీడి ప్రతి ఒక్కరు.. సమాజానికి ఉపయోగపడే పనులు చేపట్టాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని కొందుర్గు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే కృష్ణ ఆర్థిక సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 30 లక్షలతో 15 బస్సు స్టాప్ లను ఏర్పాటు చేసేందుకు శ్రీకరం చుట్టారు. ఈ సందర్భంగా పరిగి రోడ్డులో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా పార్టీ నాయకులను ఆహ్వానించి వారి సమక్షంలో బస్సు స్టాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కేకే కృష్ణ గొప్ప మనసుతో ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం అది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని అమలులోకి తేవడం చాలా సంతోషకరమని అన్నారు. కేకే కృష్ణ గత 15 ఏళ్లుగా తనతో రాజకీయ ప్రయాణం చేస్తున్నారని ఒక దళిత బిడ్డగా ఎంతో ఉన్నతికి చేరుకొని కష్టపడి పని చేస్తూ మంచి పేరు సంపాదిస్తున్నారని అన్నారు. చేసిన మేలు మరువకుండా ఎంతోకొంత తనకు తన కుటుంబానికి సహకరిస్తానని చెప్పిన కేకే కృష్ణకు తాను మంచి దిశా నిర్దేశం చేసి తన స్వార్థానికి కాకుండా సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని సూచించడంతో అతను వెంటనే దాదాపు 30 లక్షల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా 15 బస్సు స్టాపులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సమాజంలో తాము సంపాదించే గొప్ప పేరు ప్రఖ్యాతులే ముఖ్యమనిడబ్బు ముఖ్యం కాదని అన్నారు. బస్సుల కోసం ప్రజలు ఎంతో ఎండనక వాననక ఎదురుచూస్తూ ఉంటారని వారి కోసం కొంత నీడ కల్పించిన కేకే కృష్ణ లాంటివారు ఈ సమాజానికి ఎంతో గొప్ప మేలు చేసిన వారు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు కేకే కృష్ణ మాట్లాడుతూ..ఎమ్మెల్యే శంకరన్న అంటే అభిమానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే ఎంతో గౌరవం అని అందుకే ఈ ప్రత్యేక దినాన ముఖ్యమంత్రి పేరిట బస్ స్టాప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కృష్ణ తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని నూతన బస్సు స్టాప్ లో కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే శంకర్ సహకారం మరువలేనిదని కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, అగ్గనూరు బస్వం, కేకే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, చంద్రశేఖర్, కరుణాకర్, చెంది తిరుపతిరెడ్డి, మాధవులు, సయ్యద్ ఖదీర్, మంగులాల్ నాయక్, రాజు నాయక్, జాంగారి రవి, మనపాటి ప్రదీప్ కుమార్ లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు.ంవంత్ ఉంటే.. సంక్షేమం వెన్నంటే..

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

సీఎంగా రేవంత్ రెడ్డి అధికారంలో ఉంటే సంక్షేమం నిరుపేదల వెంటే ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సీఎం జన్మదిన పురస్కరించుకొని శనివారం క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డికి సామాన్య ప్రజల కష్టసుఖాలు బాగా తెలుసని అన్నారు. అందుకే అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఆయన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

నిత్యం ప్రజల కోసం శ్రమించే సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఈరోజు దైవ పూజలు చేయడంతో పాటు, సేవా కార్యక్రమాలు కూడా చేపట్టామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ద్వారా మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు వెలుగులోకి రానున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు, అగ్గనూరు బస్వం, కొంకల్ల చెన్నయ్య, ముబారక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం



**జిల్లేడుచౌదరిగూడెం, నవంబర్, 8(ప్రభాతవార్త):** గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధిపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు అన్నారు. శనివారం మండలంలోని రావిర్యాలగ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అనంతరం చలివేంద్రం పల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉంటేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని నూతన పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



ముఖ్యమంత్రిజన్మదినవేడుకలుజరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కొందుర్గు, నవంబర్8, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోరిగ నరేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రయాణికులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమారం మామయ్య,కావాలి దశరథ్. తీగలపల్లి గోపాల్,చేవెళ్ల కృష్ణయ్య, శీలం వేణుగోపాల్‌లు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు పంపిణీ



**ఆమనగల్లు, నవంబరు18, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని ఎస్సీ వసతి గృహ విద్యార్థులకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్ ఉచితంగా నోటు పుస్తకాలు, ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు పంపిణి చేశారు. శనివారం హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని సొంతంగా సమకూర్చి వారికి అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం పురష్కరించుకుని ఫరీద్ సేవా కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసంధర్బంగా విద్యార్థులను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల నాయకులు జాజిమొగుల మహేశ్, సలీమ్, అనిల్‌నాయక్, లక్ష్మణ్,ృవేణు,బాలకృష్ణ,అబ్దుల్ ఉన్నారు.

## కారులోని వ్యక్తులు బైక్ యజమానిపై దాడి

**షాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** రాత్రి సమయంలో రోడ్డుపై కారు నిలిపి హెడ్లైట్లు వేసి ఎదుటి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న వారిని ప్రశ్నించినందుకు దాడి చేసి కొట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశాడు. ఈ మేరకు శనివారం షాబాద్ పోలీస్ స్టేషన్లలో బాధితుడు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. శంషాబాద్ మండలం రామంజపూర్ గ్రామానికి చెందిన నర్ల పెంటయ్య కొత్తూరు మండలం అయ్యప్పస్వామి దేవాలయం వద్ద ఓ కంపెనీలో పని చేస్తున్నాడు. ఎప్పటిలాగానే శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలోని మద్దూరు గ్రామ సమీపంలో రోడ్డుపై బ్రీజా కారు(టీఎస్07 హెచ్‌ఏ2629) నిలిపి హెడ్లైట్లు వేసి ఉంచారు. దీంతో తనకు రహదారి కనపడక ఇబ్బంది పడుతూ నిలిపి ఉన్న కారు వద్దకు వచ్చి, హెడ్లైట్లతో వాహనదారులకు ఇబ్బంది కలుగుతోందని ఆఫ్ చేయమని చెప్పాడు. దీంతో కారులోని మద్దూరు గ్రామానికి చెందిన వ్యక్తులు కోపంతో ఊగిపోతూ సాయికుమార్ రెడ్డి, అతని స్నేహితులు విచక్షణ రహితంగా కొట్టారు. గ్రామస్తులు అడ్డుపడిన వినకుండా తీవ్రంగా కొట్టారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు

## జాతీయ స్థాయి పోటీలకు చేవెళ్ల విద్యార్థి

**చేవెళ్ల, నవంబర్ 8, ప్రభాతవార్త :**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 జాతీయ స్థాయి ఆటల పోటీలకు చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన నాగచైతన్య ఎంపికయ్యాడు ..తెలంగాణ వాలీబాల్ జట్టు నుంచి జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో ఆడేందుకు ఆలూరు గ్రామానికి చెందిన నాగ చైతన్య ఎంపిక కావడంతో గ్రామంతో పాటు నియోజక వర్గం లో నిర్వ ము ఖు లు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగే పోటీల్లో నాగచైతన్య పాల్గొననున్నట్లు తెలిసింది. కాదా నాగచైతన్య తల్లిదండ్రులు విఠలయ్య, పద్మ. వీరిద్దరూ కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులు. నాగచైతన్య ఆదిబట్ల నారాయణ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రుల దీవెనలు, పాఠశాల మేనేజ్మెంట్, డీన్, ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు మరియు గ్రామస్థుల ప్రోత్సహం ఉంది. జాతీయస్థాయి టోర్నమెంట్లో విజయం సాధించాలని భవిష్యత్తులో మంచి క్రీడాకారునిగా ఎదగాలని కోరుకుంటున్నారు.

# సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన పూజలు



అన్నోజిగూడలో శ్రీ జగదాంబమాత, శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్న భక్తులు

**ఘట్‌కేసర్ రూరల్,నవంబర్8, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబమాత, శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ గార్ల విగ్రహ ప్రతిష్టాపన పూజలు శనివారం ప్రారంభమయ్యాయి. 8వ తేది నుండి పదవ తేది వరకు జరిగే విగ్రహ ప్రతిష్టాపన పూజల్లో భాగంగా మొదటిరోజున ఆలయ విగ్రహ ప్రతిష్టాపన పూజకార్యక్రమంలో భాగంగా శనివారం గణపతి పూజ, పుణ్యాహవాచనం రక్షాబంధనం, పంచగవ్యప్రాశనం, ఋత్విక్‌వరణం, ప్రతిష్ట సంకల్పం, దీక్షధారన,మంటపారాధన, అఖండదీపస్థాపన, అగ్నిప్రతిష్టాపనం, గణపతిహోమం,విగ్రహాలఊరేగింపు, సాయంకాలపూజ, జలాధివాసం వంటి పూజలు జరిగాయి. ఆదివారం రోజున ప్రతిష్టమండపదేవతా పూజ, చండీ హవనం, ప్రతిష్టాంగ హోమాలు, సోమవారం రోజున యంత్ర ప్రతిష్ట పూజలు, విగ్రహ ప్రతిష్టపూజలు జరుగుతాయని నిర్వహకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమాల్లో భాగంగా నిత్యం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శనివారం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమాలకు తండా నాయకుడు రాంసింగ్ నాయక్, పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఆలయ కమిటీ చైర్మన్ గోవింద్ నాయక్, బీజేపీ ఎస్టీమోర్చా జాతీయ కమిటీ సభ్యుడు నానావత్ బిక్కునాయక్, ఆలయ కమిటీ సభ్యులు తారాసింగ్‌నాయక్, సీతారాం నాయక్, కిషాన్ నాయక్, జితేందర్ నాయక్‌లతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ పూసలు



బియ్యంలో వచ్చిన ప్లాస్టిక్ పూసలు,మెరుపు చెంకీలు

**కేశంపేట,నవంబర్8,ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని లింగంధన గ్రామంలో రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ పూసలు,మెరుపు చెంకీలు,తలంబ్రాల పచ్చని పసుపు కలిపిన బియ్యం వచ్చాయని కొత్తపేటసింగిల్ విండో డైరెక్టర్‌మధుసూదన్ గౌడ్ తెలిపారు. శనివారం లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణ 'చేస్తున్నసందర్భంగానాలుగు బస్తాలు విప్పినా ప్లాస్టిక్ పూసలు, మెరువుచెంకీలు, తలంబ్రాలబియ్యంరావడంచూసిగ్రామస్తులుఆశ్చర్య పోయారు. తొమ్మిదిరేకులగ్రామంలో కూడా ఇదేవిధంగా ఉన్నాయని అన్నారు. బియ్యంలో ప్లాస్టిక్ పూసలు,మెరుపు చెంకీలు, తలంబ్రాల బియ్యం రావడం ఏమిటని చర్చించుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంవల్ల రేషన్ బియ్యంలో తలంబ్రాలబియ్యం రావడం హాస్యస్పదంగా ఉందంటు న్నారు. ఇట్టివిషయమై తహసిల్దార్ రాజేందర్ రెడ్డికి సమాచారం అందజేసినట్లు వారు తెలిపారు. ఆయన స్పందిస్తూ ఆబియ్యాన్ని వాపస్ పంపించితిరిగి మంచిబియ్యాన్ని తెప్పిస్తామన్నారని వారు చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇళ్ళు ముట్టడిస్తాం



**కొడంగల్, నవంబర్ 8ప్రభాతవార్త**

కెడిపి,జేఏసీ అద్వర్యంలో శనివారం అంబేద్కర్ చౌరైస్తాలో మెడికల్ కళాశాల,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల భవనాలు హకీంపేట్,పోలేపల్లికి తరలించినట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ కాగితాలను కాల్చివేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ కెడిపి,జేఏసీ అద్వర్యంలో జరుగుతున్న కొడంగల్ అభివృద్ధి పోరాటంలో స్దానిక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు గళం విప్పాలని అన్నారు. మెడికల్ కళాశాల,గురుకుల భవనాలు నిర్మాణం కోరకు ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి శంకుస్దాపన చేసి పనులు ప్రారంభించి మద్యలో నిలిపివేసి హకీంపేట్,పోలేపల్లికి తరలిస్తుంటే స్దానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. తమ ఆర్థిక స్వలాభం కోసం అభివృద్ధికి కృషి చేయలేని కాంగ్రెస్ నాయకుల ఇళ్ళు ముట్టడిస్తామని హెచ్చరించారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని కొడంగల్‌లో జరుగాల్సిన అభివృద్ధి మారుమూల ప్రాంతాలకు తరలిస్తుంటే చూస్తు ఊరుకోమని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతా మన్నారు. కెడిపి,జేఏసీ కోకన్వీనర్‌లు గంటి సురేష్‌కుమార్,ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ యు.రమేష్‌బాబు, భీంరాజ్,నవాజ్ ,పవన్‌లాహోటీ,మాజీ సర్పంచ్

## ఘనంగా సహస్ర చండీయాగం



**కడ్తాల్, నవంబర్ 8, ప్రభాత వార్త :** మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలుఅంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా కార్తిక మాసంలో ఆరు రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగాశనివారం అమ్మవారిని ఉదయం సుప్రభాత సేవలతో మేల్కొల్పి ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ సహస్ర చండీయాగము, పూర్ణాహుతి, పూజలు నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో గావించారు. చండీయాగం పూర్ణాహుతి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా ఆలయాన్ని కొబ్బరి, మామిడి తోరణాలతో వివిధరకాల పూలు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి చల్లంగా చూడు తల్లి అంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ శిరోలీ పంతు నాయక్, ఈఓ స్నేహలత, తహసిల్దార్ జ్యోతి కుటుంబ సభ్యులు, ఆర్ పి భాస్కర్, అరుణ్, ఆలయ అర్చకులు మాదారం యాదగిరి, అమూల్య పాటి, సంతోష్ శర్మ, భాను ప్రకాష్, వెంకటరమణ, బిచ్చ నాయక్, సిబ్బందికృష్ణ, చంద్రయ్య, రాములు, శ్రీనివానులు, శ్రావణ్, మహేష్,వెంకటేష్,రవి,చారి,కృష్ణ, ఆలయ సిబ్బంది త పాల్గొన్నారు

## సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**చేవెళ్ల,నవంబర్ 8,ప్రభాతవార్త :** ఈరోజు చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షతన చేవెళ్ల నియోజకవర్గ నాలుగు మండలాల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ భారత గడ్డ పైన 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక కర్షక శ్రేయస్సు కోసం సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన పార్టీయే భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో భూ పోరాటాలు ఎంతోమంది ప్రాణ త్యాగాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని పార్టీ శ్రేణులు కార్మికులు కర్షకులు రైతులు పార్టీ శ్రేయోభిలాషులు పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు సభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సు జాతలు బయలుదేరాయని రంగారెడ్డి జిల్లాకు ఈనెల 17వ తేదీన శంకర్పల్లి మండలంలోకి బస్సు జాత ప్రవేశిస్తుందని 18వ తేదీ చేవెళ్ల మొయినాబాద్ మండలలాకు చేరుకుంటుందని పార్టీ శ్రేణులకు సూచించారు త్యాగాల, పోరాటాల చరిత్రను కార్యకర్తలు నడుము బిగించి గడపగడపకు ప్రచారం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభులింగం జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ నాలుగు మండలాల కార్యదర్శులు చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి శంకర్ పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్ మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కే శ్రీనివాస్ షాబాద్ మండల పార్టీ కార్యదర్శి పి శ్రీశైలం ఇన్నాబు జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల జిల్లా కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ ప్రజా సంఘాల నాయకులు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# శివాలయంలో సామూహిక యజ్ఞాలు



శివాలయంలో సామూహిక యజ్ఞాలు జరుగుతున్న దృశ్యం

**పూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త ;** పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామ శివాలయంలో శనివారం సామూహిక యజ్ఞాలతోపాటు పలు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లోభాగంగా రెండవరోజు వేధపండితులు శివానందం, మల్లిఖార్జున్,రాజుల అధ్వర్యంలో ఉదయం గ్రామశివారులో ఉన్న ఈసీనదిలో గంగాదేవికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు నదినుండి గంగాజలాలను తెచ్చి ఆలయంలోని శివలింగానికి మహాకుంభాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు నదీనుండి శివాలయం వరకు భారీసంఖ్యలోపాల్గొని దప్పుచప్పుళ్ల, బాజాభజంత్రాలమధ్య ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం సామూహికయజ్ఞాలు జరిగాయి. మధ్యాహ్నం సమయంలో కద్మూరు, మిట్టకంకల్ గ్రామాలు, అంతకు ముందురోజు రాత్రి సోమన్‌గుర్తి, పూడుగుర్తి గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీవెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. శనివారం రాత్రి 7గంటలకు రంగారెడ్డిజిల్లా షాబాద్ గ్రామానికి చెందిన శ్రీ సరస్వతి శిశుమందిరంబాలబాలికలచేకోలాటంనృత్యాలు, భాస్కరయోగి ప్రవచనాలు నిర్వహించారు. దీంతో గ్రామం అంతా శివనామ స్మరణతో మార్మోగింది. వేపచెట్టు యువజన సంఘం అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆదివారం ఉదయం 6 గంటలకు శ్రీస్వామివారి రథోత్సవం, 10–30 గంటలకు శివపార్వతుల కళ్యాణం, సాయంత్రం 6గంటలకు స్వామివారి పల్లకిసేవా, రాత్రి వివిధ గ్రామాల భజన మండలీలచే భజన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.



కద్మూరు శివాలయంలో కుంభాభిషేకానికి ఈసీనదినుండి గంగాజలాలను తెస్తున్న భక్తులు

## హామీలు ఇచ్చి చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కార్

### బిఆర్ఎస్ సీనియర్ నేత జిల్లెల్ల వెంకట్ రెడ్డి



**నందిగామ నవంబర్ 8 (ప్రభాతవార్త):** ప్రతిష్టాత్మకంగా మారిన జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గెలిపే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లా నందిగామ మాజీ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జిల్లెల్ల వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు. కేశంపేట మండలం మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ నేతృత్వంలో భారీ అనుచర ఘనంతో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. చేతకాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కేసీఆర్ఏ శ్రీరామరక్ష అని, జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు ఎం విఠల్, గోవింద్ అశోక్, మధుసూదన్ రావు,మెండే కృష్ణ, గంగిశెట్టి చెన్నయ్య, రాజలక్ష్మి, ఎర్రగారి స్వామి, ఎం నరసింహులు, జాంగారి రాములు తదితరులున్నారు.

## సదర్ ఉత్సవాన్ని జయప్రదం చేయాలి

**నందిగామ నవంబర్ 8 (ప్రభాతవార్త)** నందిగామ మండల కేంద్రంలో ఈనెల 9 వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగే సదర్ ఉత్సవాలను జయప్రదం చేయాలని నందిగామ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. అత్యధిక సంఖ్యలో జనం హాజరై విజయవంతం చేయాలని నందిగామ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. యాదవుల కుల బాంధవుడు శ్రీకృష్ణుడని యాదవ సంస్కృతి, సంప్రదాయాన్ని గౌరవించి నిర్వహించ తలపెట్టిన సదర్ వేడుకలకు కుల ,మత ,వర్గ ,జాతి విభేదాలు లేకుండా అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సిఐటియు కన్వీనర్‌గా కొంగరి నర్సింలు

### శ్రమజీవుల అభ్యున్నతే తన అభిమతం

నందిగామ నవంబర్ 8.(ప్రభాతవార్త) తాడిత పీడిత కర్షక, కార్మిక వర్గాల అభ్యున్నతే తమ లక్ష్యమని నూతనంగా ఎన్నికైన సిఐటియు కన్వీనర్ కొంగరి నర్సింలు స్పష్టం చేశారు. ఎక్కడ ఏ ఆపద వచ్చినా నిరుపేదల కోసం తాను పోరాడడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా నాలుగవ మహాసభ గోడపత్రిక ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్, బిసా సాయిబాబా నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులుగా రాధిక,సంతోష, శోభారాణి, నీలమ్మ ఈశ్వరమ్మ, బాలమణి,సుగుణమ్మ, పద్మమ్మ ఎన్నికయ్యారు.

## నేడు పరిగి ఆర్టీసీ డిపో నుండి తీర్థయాత్ర

పరిగి నవంబర్8 ప్రభాతవార్త:

పరిగి డిపో నుండి నవంబర్ 10న కార్తీక సోమవారం పర్వదినం సంద్రభంగా ప్రసిద్ధ,పవిత్ర పుణ్యక్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం మరియు సామర్లకోట సందర్శించుటకు ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక బస్సును నడుపునున్నట్లు డిపో మేనేజరు కృష్ణమూర్తి తెలిపారు.. పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిగి డిపో వారు ఒక ప్రత్యేక, అధునాతన డీలక్స్ బస్సు నడపుతున్నారుఅమరావతి అమరలింగేశ్వర స్వామి బాలచంద్రిక అమ్మవారి దేవస్థానం, భీమవరం సోమేశ్వర స్వామి రాజరాజేశ్వర, పాలకొల్లు రామలింగేశ్వర స్వామి పార్వతీదేవి,ద్రాక్షారామం భీమేశ్వర స్వామి మాణిక్యాంబ, సామర్లకోట కుమార భీమేశ్వర స్వామి బాల త్రిపుర సుందరి దేవస్థానాలను దర్శించుకుని తిరుగు ప్రయాణం 10వతేది రాత్రి 9.00 బయలుదేరి 11వతేది నాడు ఉదయం 10 గంటలకు పరిగి చేరుకుంటుందని డిఎం తెలిపారై.30 మంది ప్రయాణికులు ఉంటే మీ గ్రామం/ కాలనీ నుండి మీరూ కోరుకున్న విహారయంత్ర/ పుణ్యక్షేత్రం కు తక్కువ ధరలో పంపించబడుతుందని అన్నారు ప్రతి దేవస్థానం దగ్గర భోజన సదుపాయం ఉందని,టిక్కెట్ ధర ఒక్కరికి 2500/ రూపాయలని, అడ్వాన్స్ బుకింగ్, మరిన్ని వివరాలకు 9490215648,9440313917,7569065644, ఫోన్ నంబర్లను సంప్రదించాలని కృష్ణమూర్తి తెలిపారు

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

యాచారం,నవంబర్ 8, ప్రభాతవార్త..

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం అజిలాపురం గ్రామానికి చెందిన మదగొని వెంకటేశ్వర్లు జీవనోపాధి కోసం యాచారం మండలం మాల్ గ్రామంలో జీవనం సాగిస్తున్నాడు. మాల్ గ్రామంలోని సాగర్ రహదారి పక్కనగల బకాసుర హోటల్ ఎదురుగా నూతన గృహాన్ని నిర్మిస్తున్న మదగోని వెంకటేశ్వర్లు తన ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా వాటర్ ప్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు పక్కనున్న 11 కెవి విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య ముగ్గురు చిన్నారి కూతుర్లు,ఆయన భార్య లక్ష్మీదేవి విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నపించి నసరిచేయ కుండానిర్లక్ష్యంవల్లే మరణించినట్లు ఆరోపించారు. తన భర్తచావుముమ్మాటికీ విద్యుత్ అధికారుల హత్యేనని ఆరోపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మా ఊరు మరో మిర్జాగూడ ఘటన కావొద్దు



బిసి సంఘం యువకులు రోడ్డుకు మరమ్మతులు

**మొయినాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త :** మా ఊరులో మరో మిర్జాగూడ ఘటన కావొద్దంటు సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు చేసిన బీసి సంఘం యువకులు మొయినాబాద్ మండలంలోని శ్రీరామ్‌నగర్ గ్రామం నుండి వెంకటాపూర్ ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు పూర్తిగా గోతులు ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండడంతో శ్రీరామ్‌నగర్ బీసి సంఘం యువకులు అంతా కలిసి వారి సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు చేశారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డిజిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని మిర్జాగూడ బస్సు ప్రమాదం దేశాన్ని మొత్తం ఉలికిపడేలా చేసిందన్నారు. రోడ్డు బాగులేకుంటే అలాంటి ప్రమాదాలు ఎప్పుడైనా జరుగొచ్చని రోడ్డు ప్రమాదం వల్ల ఎవరు చనిపోకూడదనే ఉద్దేశంతో మన కోసం మన రోడ్డు మనం మరమ్మతులు చేసుకోవాలనే ఉద్దేశంతో ముందుకొచ్చామన్నారు, ఈ కార్యాక్రమం ద్వారా ఏ ఉజ్వల భవిష్యత్ ఉన్న వారు, విద్యార్థులు చనిపోకూడదన్నారు, ఏ గ్రామానికైనా ఏ నాయకుడు వస్తాడని ఎదిరిచూడకుండా మనకు మనమే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేసుకోవాలన్నారు, శ్రీరామ్‌నగర్ బీసి సంఘం సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు,

## కబడ్డి పోటీలకు మోత్కూర్ విద్యార్థిని ఎంపిక




**దోమ. నవంబర్ 8 ప్రభాతవార్త.**

దోమ మండల పరిదిలోని మోత్కూర్ ఉన్నత పాఠశాలకు చెందిన 10 తరగతి చదువుతున్న శ్రావణి రాష్ట్రస్థాయి కబడ్డి పోటిలకు ఎంపికైంది .నేడు శనివారం నాడు భద్రాది కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్ర స్తాయి కబడ్డి పోటిల్లో పాల్గొన్నట్లు పాఠశాల ప్రదానో పాధ్యాయులుమల్లేశం తెలిపారు. ఈనెల 9,10 తేదిల్లో రాష్ట్రస్థాయి అండర్ 17 బాలికల పోటిల్లో పాల్గొంటుందనిఅన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి విద్యార్థిని ప్రాతినిద్యం వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల నుండి ఎంపికైనందున పాఠశాల పీయిటీ నర్సిములు, ఉపాధ్యాయులు శ్రావణిని అబినందించారు.